కలుషిత నీటితో జాగ్రత్త!

బెంగళూరులో కలరా వ్యాప్తి

వాంతులు, విరేచనాలపై నిర్లక్ష్యం వద్దు

వైద్యనిపుణుల సూచన



సిటీబ్యూరో, ఏప్రిల్ 11 (నమస్తే తెలంగాణ): వేసవి కావడంతో ఎండలు దంచికొడుతున్నాయి. అదే సమయంలో చాలా ప్రాంతాల్లో తాగునీరు లభించకపోవడంతో ప్రజలు ప్రైవేటు ట్యాంకర్లు, మినరల్ వాటర్‌పై ఆధారపడుతున్నారు. అయితే, నగరంలో జలమండలి పరిధిలో సరఫరా అయ్యే నీటి నాణ్యతలో ఎలాంటి ఇబ్బందులు లేకపోయినప్పటికీ, ప్రైవేటు ట్యాంకర్లు, మినరల్ క్యాన్‌ల ద్వారా సరఫరా చేసే నీటి నాణ్యతపై సరైన పర్యవేక్షణ లేకపోవడంతో ఆ నీటిని తాగే ప్రజల ఆరోగ్యం ప్రశ్నార్థకంగా మారుతోంది. మూడు నాలుగు రోజుల కిందట బెంగళూరులో కలుషిత నీరు తాగడం వల్ల స్థానికంగా కొంతమంది కలరా వ్యాధి బారిన పడినట్లు వార్తలొచ్చిన విషయం తెలిసిందే. దీంతో ప్రైవేటు ట్యాంకర్లు, మినరల్ వాటర్ క్యాన్‌లపై ఆధారపడి ఉన్న ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. కొంత మంది ప్రైవేటు ట్యాంకర్ల నిర్వాహకులు నీటి నాణ్యతపై ఎలాంటి శ్రద్ధ వహించకుండా ప్రజల డిమాండ్ మేరకు బోర్ల నుంచి నీటిని నింపి సరఫరా చేస్తుంటారు. ఈ క్రమంలో నీరు కలుషితమయ్యే అవకాశం ఉన్నదని నిపుణులు చెబుతున్నారు. అదే తరహాలో మినరల్ వాటర్ క్యాన్‌లు విక్రయించే వారు సైతం నీటి నాణ్యత విషయంలో ఎలాంటి ప్రమాణాలు పాటించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అటు ప్రైవేటు వాటర్ ట్యాంకర్ల విషయంలో, ఇటు మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వాహకుల విషయంలోనూ సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో బెంగళూరు పరిస్థితులు తలెత్తే ప్రమాదం లేకపోలేదని ప్రజలు వాపోతున్నారు.

ఆ నీటితో జాగ్రత్త..!

సాధ్యమైనంత వరకు ప్రభుత్వం సరఫరా చేసే నీటిని మాత్రమే తాగడం మంచిదని వైద్యనిపుణులు చెబుతున్నారు. ప్రభుత్వ నీటి సరఫరా లేని వారు ప్రైవేటు ట్యాంకర్లు, మినరల్ వాటర్‌పై ఆధారపడటం సహజం. అయితే, ప్రభుత్వం నుంచి గుర్తింపు పొందిన ట్యాంకర్లు, మినరల్ వాటర్ ప్లాంట్ల నుంచి మాత్రమే నీటిని కొనుగోలు చేయడం ఆరోగ్యానికి మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. సాధ్యమైనంత వరకు బయటి నుంచి కొనుగోలు చేసే నీటిని కాచి, చల్లార్చి తాగడం ఆరోగ్యానికి మంచిదని వైద్యనిపుణులు సూచిస్తున్నారు.

జ్యూస్‌లు, చల్లటి పానియాలతో..

మండు వేసవిలో దాహార్తిని తీర్చుకోవడానికి చాలా మంది రోడ్లపై విక్రయించే చల్లటి పానియాలు, పండ్లరసాలు వంటి వాటిని ఎక్కువగా తాగుతుంటారు. అయితే, వీటిని తయారు చేసే క్రమంలో వినియోగించే నీరు కలుషితమైతే డయేరియా వంటి వ్యాధుల బారిన పడే ప్రమాదం లేకపోలేదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పరిశుభ్రత లేని చోట పానియాలు, జ్యూస్‌లు తాగవద్దని సూచిస్తున్నారు. అంతే కాకుండా.. రోడ్లపై విక్రయించే పానీపూరి పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని, పానీపూరిలో వినియోగించే మసాలా నీటి వల్ల చాలా మంది డయేరియాకు గురైన సందర్భాలు ఉన్నట్లు ఉస్మానియా వైద్యులు హెచ్చరిస్తున్నారు. పరిశుభ్రత, స్వచ్ఛత లేనిచోట ఎలాంటి ఆహార పదార్థాలు, పానీయాలు తీసుకోవద్దని సూచిస్తున్నారు.

పరిశుభ్రత పాటించాలి

డాక్టర్ కొండల్‌రెడ్డి

జనరల్ మెడిసిన్ విభాగాధిపతి, ఫీవర్ హాస్పిటల్

కలుషిత నీటి వల్ల డయేరియా వంటివి వస్తుంటాయి. అందుకని ప్రజలు తాగునీటి విషయంలో జాగ్రత్త వహించాలి. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు స్వచ్ఛమైన నీటినే తాగాలి. తాగునీరు కలుషితం కాకుండా శుభ్రత పాటించాలి. బయట పానియాలు, జ్యూస్‌లు, కూల్ డ్రింక్స్ వంటి వాటికి సాధ్యమైనంత వరకు దూరంగా ఉండాలి. కొబ్బరి నీళ్లు, తాజా పండ్ల రసాలు, మజ్జిగ వంటివి తీసుకోవడం ఉత్తమం. వాంతులు, విరేచనాలు వంటివి జరిగితే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలి. కలరా/డయేరియా వంటివి పెద్ద ప్రమాదకరమైన వ్యాధులేమి కాదు. సకాలంలో ట్రీట్‌మెంట్ అందించి పూర్తిగా నయం చేయవచ్చు. సకాలంలో సరైన వైద్యం తీసుకోకపోతే.. రోగి డీహైడ్రేషన్‌కు గురై, ప్రాణాంతకం కావచ్చు. అందుకని వాంతులు, విరేచనాలు జరిగితే వెంటనే వైద్యులను సంప్రదించాలి. రోగికి మధ్యలో కొబ్బరి బొండా, మజ్జిగ, ఓఆర్‌ఎస్ వంటివి తరచూ ఇస్తూ ఉండాలి. దీని వల్ల రోగి డీహైడ్రేషన్‌కు గురికాకుండా కాపాడవచ్చు.

కొనసాగుతున్న తనిఖీలు

రూ.13.31 కోట్ల నగదు పట్టివేత

సిటీబ్యూరో, ఏప్రిల్ 11 (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు గ్రేటర్ వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్ ఫోర్స్‌మెంట్ వింగ్ రూ.13.31 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రాస్ తెలిపారు. రూ.కోటి 87 లక్షల విలువజేసే ఇతర వస్తువులు, మద్యం పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. 150 కేసులు నమోదు చేశామన్నారు. తాజాగా.. గడిచిన 24 గంటల వ్యవధిలో వివిధ బృందాల చేపట్టిన తనిఖీల్లో రూ.34 లక్షల నగదు, రూ.56,728 విలువజేసే ఇతర వస్తువులు, 50 లీటర్ల అక్రమ మద్యం పట్టుకొని, సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు.

నకిలీ డాక్టర్ అరెస్టు

నకిలీ డాక్టర్ పాండు

మల్కాజిగిరి, ఏప్రిల్ 11: ఎటువంటి అర్హత లేకున్నా చికిత్స చేస్తున్న నకిలీ డాక్టర్‌ను మల్కాజిగిరి పోలీసులు అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం.. మల్కాజిగిరి నివాసి బి.పాండు (45)కు వైద్య విద్యలో ఎటువంటి అర్హతలేదు. తనకు తానుగా డాక్టర్‌గా చలామణి అవుతూ క్లినిక్ నిర్వహిస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ ఓటీ పోలీసులు పాండు క్లినిక్‌పై దాడి చేశారు. పాండును అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా.. అతడు నకిలీ డాక్టర్ అని తేలింది. దీంతో ఎస్‌ఓటీ పోలీసులు అతడిని తదుపరి విచారణ నిమిత్తం మల్కాజిగిరి పోలీసులకు అప్పగించారు. మల్కాజిగిరి పోలీసులు పాండును అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు.

కుటుంబ కలహాలతో ఆత్మహత్య

అద్దెకు ఫ్లాటు కావాలని వచ్చి.. దూకి చనిపోయాడు.

బండ్లగూడ, ఏప్రిల్ 11: అపార్టమెంట్‌లో అద్దెకు ఫ్లాట్ కావాలని వచ్చిన వ్యక్తి.. ఎనిమిదో అంతస్తు పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అత్తాపూర్ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణా రెడ్డి కథనం ప్రకారం.. ఉప్పర్‌పల్లి ఎల్లమ్మ దేవాలయం వద్ద అద్దెకు ఉంటున్న దేవీదాస్ అగర్వాల్ (55) కుటుంబంలో కొంత కాలంగా గొడవలు జరుగుతున్నాయి. దీంతో ఆయన గురువారం సాయంత్రం ఉప్పర్‌పల్లి చౌరస్తాలో ఉన్న హ్యాపీహోమ్స్ ఫార్చూన్ అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ అద్దెకు కావాలని వెళ్లాడు. అక్కడి సెక్యూరిటీ సిబ్బంది అతడికి ఎనిమిదో అంతస్తులో ఫ్లాట్ చూపిస్తుండగానే.. ఒక్కసారిగా అతడు అక్కడి నుంచి కిందకు దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులిచ్చిన సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. కుటుంబ సభ్యులిచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

జెండాను ఎగురవేస్తున్న పద్మ, నిమ్మల నర్సింహులు

రైతు వ్యతిరేక బీజేపీకి బుద్ధి చెబుదాం

మేడ్చల్ జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు నిమ్మల నర్సింహులు

జవహర్‌నగర్, ఏప్రిల్ 11: రైతు వ్యతిరేక బీజేపీకి తగిన బుద్ధి చెబుదామని, రైతులంతా సంఘటితమై తమ హక్కుల కోసం పోరాటం చేయాలని మేడ్చల్ జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు నిమ్మల నర్సింహులు పిలుపునిచ్చారు. అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జవహర్‌నగర్ కార్పొరేషన్ గిరిప్రసాద్‌నగర్‌లో రైతు సంఘం ఆధ్వర్యంలో జెండా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఏఐకేఎస్ రాష్ట్ర సెక్రటరీ పశ్య పద్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా నర్సింహులు మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం రైతాంగాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని, కార్పొరేట్ శక్తులకు వత్తాసు పలుకుతున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతోన్మాద శక్తులపై పోరాటం చేసి, రైతుల హక్కులను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దశరథ్, వెంకట్‌రెడ్డి, రాజేశ్వరి, జంగయ్య, కనకయ్య, లక్ష్మణ్, చంద్రయ్య, లక్ష్మి, లత, కవిత, లక్ష్మి, ఫాతిమా, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

FINANCIAL SERVICES

★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523. NT-311979_All

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-328107

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-327882

OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్‌రూమ్, మేడిపల్లి/ ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311886

PLOT FOR SALE

★బీబీనగర్ to అనంతారం, కీసర & ECIL 100 ఫీట్ రోడ్‌కు LRSతో రెసిడెన్షియల్ ప్లాట్లు నియర్ AIIMS & RRR గ।। కే।। 4,000/- మాత్రమే. స్పా।।రి।।: 9032677876. NT-320389

★న్యూ గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్‌హౌస్ వెంచర్ లాంచింగ్ విజయవాడ హైవే @ నార్కెట్‌పల్లి దగ్గర ఆహ్లాదకరమైన వాతావరణంలో స్విమ్మింగ్‌పూల్, క్లబ్‌హౌస్, గోశాల సౌకర్యంతోపాటు ఎర్రచందనం, పండ్లమొక్కలు మరియు ఆర్గానిక్ కూరగాయలతో 1210 గజాలు (10 గుంటలు) ప్లాట్స్ కలవు. గజం: 2,199/-. సంప్ర: 9666695886. NT-327994

★శ్రీశైలం హైవేలో 12 ఎకరాలు DTCP లేఅవుట్ LP No. వచ్చింది మార్కెటింగ్‌కు ఇవ్వబడును. అడ్వాన్స్ రూ।।లు కంపల్సరీ ఉంటుంది. 9177619716. NT-328320

★ఇప్పుడే ఇల్లు కట్టుకుని ఉండే విధంగా లేదా రెంటుకు ఇచ్చుకునే అవకాశం All Devps.తో, బ్యాంకు లోన్‌తో, తక్కువ ధరలో ప్లాట్లు కలవు. ఉగాది పర్వదినం సందర్భంగా మొదటి 5 మందికి Kg. వెండి ఉచితం. సంప్ర: 6309771255. NT-328115

★GBR గ్రూప్ వారి ఇబ్రహీంపట్నం టౌన్ 100 Ft. రోడ్ ఫేసింగ్, HMDA, RERA అప్రూవల్ కలిగిన విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. BDL, NSG, Cluster Park, BEL కంపెనీల దగ్గరలో All developmentsతో Bank Loan కలదు. Cell: 7075596445. NT-327979

★హైదరాబాద్‌కు అతి చేరువలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న NH-65, విజయవాడ హైవేకి ఆనుకొని 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ మెగా వెంచర్, ఆల్ డెవలప్‌మెంట్స్, Ready to Construction, Bank Loan Available. Ph: 9059616468, L.B.Nagar to 35 Km. only Site. NT-340412

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-311878

PLOT FOR SALE

★పెద్దఅంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్టు, బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేర, సింగరేణి కాలనీలో ప్లాట్లు కొనబడును/అమ్మబడును. No Brokers. 9553973999/6303049720. NT-311971

★VIJAYAWADA HIGH WAY HMDA & RERA APPROVED FULLY DEVELOPED VILLA OPEN PLOTS 50ACRES BEFORE IN CHOUTPAL UNDER MUNICIPALITIE Call: 9989032598 NT-327997

HMDA PLOTS

★వరంగల్ హైవే భువనగిరిలో HMDA & RERA Rs. 14,000/-, వంగపల్లిలో DTCP Resorts సౌకర్యంతో Rs. 11,000/-, జనగాంలో DTCP 6,000/-. స్పాట్ రిజిస్ట్రేషన్. 8464919899. NT-340401

FARM PLOTS FOR SALE

★GBR గ్రూప్ వారి అద్భుతమైన ఆఫర్: కే।। 6,999/- VIJ హైవే రామోజి ఫిలింసిటీ దగ్గరలో L.B.నగర్ నుండి 28 కి.మీ.లో సైట్ కలదు. గే।।ఆ।।డె।। విత్ ఫ్రూట్స్ ప్లాంటేషన్ (17 రకాలు). Ph: 9989032598. NT-319748

HOUSE FOR SALE OR RENT

★Independent House for Sale and Rent with All Eminities at Banjara Hills. Contact: 9000755155, 7013188948. NT-327876

HOUSE FOR SALE

★పహాన్ చెరువు దగ్గర ఇండిపెండెంట్ 144 చ।।గ।।లో రెడీ టూ ఆక్యుపై, 2BHK ఇండిపెండెంట్, కొత్త ఇల్లు అమ్మకమునకు కలదు (ఖరీదు 92 లక్షలు). 9390024158, 9381562113. NT-328317

LEASE

★G+3 (8000 Sft.) Commercial Building for Lease for Colleges and Coaching Centers (Existing College Running), Nagarjuna Nagar, Kamma Sangham Road, Ameerpet-73. Contact: 9866079219. NT-319780

WANTED

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి మార్కెటింగ్ చేయుటకు Executives (M) Insurance Agents, రిటైర్డ్ ఎంప్లాయిస్, హౌస్‌వైఫ్స్ Any Business Persons, Students, Agents (పార్ట్/ఫుల్ టైమ్) కావలెను. Fixed Salaries, Commissions, Incentives & Foreign Trips. Ph: 7355469999 / 8143111155. NT-1215

★అర్జెంటుగా (డైలీ) పేమెంట్ క్యాటరింగ్ బాయ్స్ కావలెను. 1,000-2000/-, (తెలుగు) మాట్లాడే టి।। కాల్, సె।। గార్డ్స్ స్టాఫ్ కావలెను. స్పాట్ జాయినింగ్ (All Areas). Ph: 6309433980, 7396900132. NT-327998

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ ఉప్పల్ నందు మార్కెటింగ్ చేయుటకు టీమ్ లీడర్స్ / ఎగ్జిక్యూటివ్స్ / టెలికాలర్స్ అర్జెంటుగా కావలెను. మంచి కమీషన్ & ఇన్సెంటివ్స్ కలవు. 7702282121 / 9966411131. NT-328117

SECURITY GUARDS & DRIVERS

★ప్రముఖ షాపింగ్ మాల్‌లో పనిచేయడానికి సెక్యూరిటీ సిబ్బంది పురుషులు మరియు స్త్రీలు కావలెను 12 గంటలు జీతం: 13K to 14K మరియు వాలెట్ పార్కింగ్ డ్రైవర్స్ కావలెను. 16K జీతం. మణికొండ, చింతల్, బీఎన్ రెడ్డి, ఎస్ రావు నగర్. ఫోన్: 8500199996. NT-327891

CHANGE OF NAME

★I, Debbata Supriya, W/o. D Mahendra Patel born on 24-08-1995, residing at H.no. 8-4-380/ 1/20/F, Prem Nagar, Erragadda, Hyderabad-500018, have changed my name to Debbati Supriya vide affidavit dated 10th April 2024 at Hyderabad NT-1657

★I, Challapali Janani D/o. Challapalli Appa Rao R/o Plot No 200, Friends Colony, Puppalguda, Rajendra Nagar, Ranga Reddy, 500089. have changed my name to Sameena Begum. NT-33709

★I, GUJJALWAR LATA VITHAL RAO D/o VITHAL RAO R/o Plot No. 186/e Dwarakamainagar, Vanasthalipuram, Hyd. Shell hence forth be known as Latha Kotturi for purpose of name change NT-340415

★I, Chilukuri Satya Varaprasad, S/o. L.N. Sastry, R/o. H No. 12-10-336/4/8, Seethaphalmandi, Secunderabad - 500061, Telangana. Changed my name as Chilukuri Sathyavara Prasad. NT-340416

LOST

★I, MattapallyManohar R/o. H.No. 1-179/9/452/KDC, Krushi Defence Colony, Patancheru (V&M), Sangareddy (D)., T.S, PIN 502319., have lost my original passport bearing No. P253895, while shifting the house. If anybody found please return the same to the above address or call 9490934934 NT-97098

★I, Lakshmikanta Panda S/o. Rabinarayan Panda R/o. Villa No.27, Aditya Grand, Petbasirabad have lost my original Link Document No. 120/2021 of Survey No, 349/A/2, Medchal and Pass Book No. T06100180129 while travelling from Suchitra to Dandamundi. Anybody found please inform. Ph: 9849006952 NT-97099

★I, Seelam Madhavi, R/o. H.No. 8-4-6/7, Vallabhnagar, Old Bowenpally, Secunderabad, Hyderabad District – 500 011, Telangana State, India have lost original Gift Deed Doct. No. 1761/1984, Dt.18-06-1984 registered at SRO Vallabhnagar, while taking Xerox on 20/03/2024. If anybody found please return the same to the above address or call 9676150317 NT-97101

★I, Akkiraju Naga Venkata Nirmala D/o AVS Murali Mohan lost my original passport M2263594. If found please call : 9502316359 NT-52317

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మా "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజ్‌గిరి, E.C.I.L: 9182777125
అమీర్‌పేట్, మైహోమ్‌భూపాల్ : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, పంతోఫ్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

మూడు డ్రగ్స్ ముఠాలు అరెస్టు

సిటీబ్యూరో, ఏప్రిల్ 11(నమస్తే తెలంగాణ): ఇతర రాష్ట్రాల నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి.. హైదరాబాద్‌లో విక్రయిస్తున్న మూడు వేర్వేరు ముఠాలను ఎల్బీనగర్, మహేశ్వరం ఎస్‌ఓటీ పోలీసులు అరెస్టు చేశారు. ఎస్‌ఓటీ డీసీపీ మురళీధర్ వివరాలను వెల్లడించారు. బీహార్‌కు చెందిన లాల్ బాబు కుమార్ హైదరాబాద్‌కు ఉపాధి కోసం వచ్చి, సైదాబాద్‌లోని ఓ డీజే సౌండ్ సిస్టమ్ దుకాణంలో పదేండ్లుగా పనిచేయగా.. వచ్చిన డబ్బులు సరిపోకపోవడంతో అర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. దీంతో బీహార్‌లో తక్కువ ధరకు డ్రగ్స్ కొనుగోలు చేసి, హైదరాబాద్‌కు తీసుకొచ్చి ఎక్కువ ధరకు విక్రయించాలని నిర్ణయించాడు. తనతో పనిచేసే మహ్మద్ ముస్తాఖ్ సహకారం తీసుకొని డ్రగ్స్ విక్రయిస్తున్నాడు. ఇందులో భాగంగానే ఇటీవల బీహార్‌కు వెళ్లి అక్కడ పప్పు కోశ్వ, అస్లాం వద్ద నుంచి రూ.5 వేలకు ఒక గ్రామ్ చొప్పున 24 గ్రాముల హెరాయిన్ కొనుగోలు చేసి నగరానికి వచ్చారు. బాలాపూర్‌లో ఒక్కో గ్రామ్ రూ. 10 వేలకు విక్రయించేందుకు ప్రయత్నించగా.. స్థానిక పోలీసులతో కలిసి ఎస్‌ఓటీ పోలీసులు లాల్ బాబుకుమార్, మహ్మద్ ముస్తాఖ్‌ను అరెస్టు చేశారు.

మరో ఘటనలో..

రాజస్థాన్‌కు చెందిన అగ్రివత్ సంతోష్ దాస్, శివ స్నేహితులు. జీవనోపాధి కోసం నగరానికి వచ్చి.. కార్పెంటర్‌గా పనిచేశారు. మధ్యప్రదేశ్‌కు చెందిన ట్రక్ డ్రైవర్ లోకేశ్ వద్ద నుంచి 1.5 కిలోల ఓపియం డ్రగ్ కొనుగోలు చేసి నగరానికి తీసుకొచ్చారు. మీర్‌పేట ప్రాంతంలో డ్రగ్‌ను విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా.. స్థానిక పోలీసులతో కలిసి ఎస్‌ఓటీ పోలీసులు నిందితుడు అగ్రివత్ సంతోష్‌దాస్‌ను అరెస్ట్ చేశారు. మిగితా నిందితులు శివ, లోకేశ్ పరారీలో ఉన్నారు.

చౌటుప్పల్‌లో..

చౌటుప్పల్, ఎల్బీనగర్ పోలీసులు కలిసి చౌటుప్పల్ వద్ద కంటైనర్‌ను తనిఖీ చేయగా డ్రగ్స్ లభించాయి. జైకిసాన్, హనుమ రామ్, రాజురామ్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు.. నిందితుల వద్ద నుంచి 5 కిలోల పప్పీ స్టాలను స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా.. హయత్‌నగర్‌లో మోతీలాల్ బాలాజీ సింగ్ తన బైక్‌పై గంజాయి రవాణా చేస్తున్నాడు. పోలీసులు అతడిని అరెస్టు చేసి, 11 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

ఎలైట్ స్పైన్ అండ్ పెయిన్ మేనేజ్‌మెంట్ సెంటర్ ప్రారంభం

సిటీబ్యూరో, ఏప్రిల్ 11 (నమస్తే తెలంగాణ) : దిల్‌సుఖ్‌నగర్‌లో గురువారం ఎలైట్ స్పైన్ అండ్ పెయిన్ మేనేజ్‌మెంట్ సెంటర్ రెండో బ్రాంచీని బ్రాంచ్ డైరెక్టర్ డాక్టర్ మోహన్ ఎర్రా, డా. ప్రకాశ్ గుడిపూడి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రకాశ్ గుడిపూడి మాట్లాడుతూ.. మణికొండ ప్రాంతంలోని ప్రజలకు విశేష సేవలందిస్తూ.. నగరంలోని తూర్పు ప్రాంతాలైన మలక్‌పేట, అంబర్‌పేట, ఉప్పల్, దిల్‌సుఖ్‌నగర్, ఎల్‌బీనగర్, హయత్‌నగర్ ప్రజలకే కాకుండా సమీప ఉమ్మడి జిల్లాలైన రంగారెడ్డి, నల్లగొండ, ఖమ్మం ప్రాంతాల ప్రజలకు కూడా ఈ సెంటర్ మరింత చేరువగా ఉంటుందని అన్నారు. ఆయా ప్రాంతాల వారికి సత్వర సేవలందించడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. 2018లో ప్రారంభమైన తమ సెంటర్ ద్వారా ఇప్పటి వరకు 25 వేలకు పైగా రోగులకు చికిత్స అందించామని వివరించారు.

అన్నంత పని చేశాడు ఉరేసుకొని ఆత్మహత్య

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 11: ఆత్మహత్య చేసుకుంటానంటూ తరచూ భార్య, కుటుంబ సభ్యులను బెదిరించిన ఓ వ్యక్తి అన్నంత పని చేశాడు. గురువారం ఓ చెట్టుకు తాడుతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కేపీహెచ్‌బీకాలనీ పోలీసుల కథనం ప్రకారం.. కేపీహెచ్‌బీకాలనీ 5 ఫేజ్‌లో నివాసముండే తిప్పరాజు బాలయ్య (42) కారు డ్రైవర్. ఇటీవల అతడు మద్యానికి బానిసయ్యాడు. తరచూ భార్యతో, కుటుంబ సభ్యులతో గొడవ పడుతూ.. ఆత్మహత్య చేసుకుంటానంటూ బెదిరించాడు. మద్యం మత్తులో బెదిరించడంతో కుటుంబ సభ్యులు అతడి మాటలు అంతగా పట్టించుకోలేదు. బాలయ్య గురువారం ఇంటి నుంచి బయటకు వెళ్లి.. కేపీహెచ్‌బీకాలనీలోని లోధా మెరిడియన్ సమీపంలో ఓ చెట్టుకు తాడుతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని.. మృతదేహాన్ని గాంధీ దవాఖానకు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

చికిత్స పొందుతూ మృతి

జీడిమెట్ల, ఏప్రిల్ 11 : ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్న ఓ వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. సంగారెడ్డి జిల్లాకు చెందిన సురేశ్ (29) ఉపాధి నిమిత్తం వలసొచ్చి.. గాజులరామారంలో ఉంటూ వాచ్‌మన్‌గా పని చేస్తున్నాడు. కుటుంబంలో తలెత్తిన గొడవలతో మనస్తాపం చెందిన అతడు ఫిబ్రవరి 26వ తేదీన ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నాడు. గాయాలైన అతడిని గాంధీ ఆస్పత్రిలో చేర్పించగా.. చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మరణించాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రాగల 48 గంటల్లో గ్రేటర్‌కు వర్ష సూచన



సిటీబ్యూరో, ఏప్రిల్ 11 (నమస్తే తెలంగాణ): బంగాళాఖాతంలో ఏర్పడిన ద్రోణి, ఆవర్తనం ప్రభావంతో రాగల 48గంటల్లో గ్రేటర్‌లోని పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురిసే అవకాశాలున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ద్రోణి, ఆవర్తనం ప్రభావంతో ఇప్పటికే నగర వాతావరణం కొంత చల్లబడింది. ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయికి చేరువగా నమోదవుతున్నాయి. గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 35.6డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 25.2డిగ్రీలు, గాలిలో తేమ 38 శాతంగా నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు.

హిట్ అండ్ రన్.. ఆటో డ్రైవర్ మృతి

హిమాయత్‌నగర్, ఏప్రిల్ 11: టాటా సుమో డ్రైవర్ నిర్లక్ష్యం నిండుప్రాణం తీసింది. ఈ ప్రమాదం గురువారం నారాయణగూడ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై నరేశ్ కుమార్ కథనం ప్